# భారతీయ సంస్కృతి అందించే
# మూడు అద్భుత వరాలు

అమరత్వము - వేదమయ జీవనం - శాంతి



హిందువులమే,

కానీ మన పిల్లలు ఇంగ్లీషు చదవాలి.

హిందువులమే,

కానీ మనం అమెరికా వెళ్ళాలి.

మనం చాలా గొప్పవాళ్ళమే,

కానీ వాళ్ళ ఊడిగం చేయాలి.

***సంస్కారం ఏమిటి మనది?***

బానిస సంస్కారము.

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

గురు ప్రబోధం - 3

# భారతీయ సంస్కృతి అందించే
# మూడు అద్భుత వరాలు

మౌంట్ శంబళా,
దేశ్‌ముఖ్ రోడ్, బాట సింగారం, హైదరాబాద్ వారి సౌజన్యంతో

# భారతీయ సంస్కృతి అందించే మూడు అద్భుత వరాలు

**2001 మార్చి 25 వ తేదీ మధ్యాహ్నం సప్తఋషి ఆశ్రమం, గుంటూరులో మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము**

> "మావాడు చదువుకున్నాడు, వాడికి నౌఖరీ కావాలి."
>
> బానిసత్వము!
>
> ***అది ఎవరి దగ్గరికి వెళ్ళి అడుగుతున్నావ్?***
>
> ❋ స్వతంత్రంగా జీవించు అని చెప్పే వ్యక్తి దగ్గరికి వెళ్ళి, "నేను బానిసగా బ్రతుకుతాను, నీ ఆశీర్వాదాలు కావాలి" అంటే,
>
> -- వాడి యొక్క మనస్థితి మీరు ఎప్పుడైనా ఆలోచించారా?

చేతనత్వ విజ్ఞాన ప్రాథమిక సూత్రాలలో, రాబోయే కొద్ది రోజుల్లో సంపూర్ణ మానవ జాతి ఏ విద్యని అభ్యసించబోతున్నదో దాన్ని మనం చర్చించుకుంటున్నాం.

***ఆ మాట ఎందుకు అనవలసి వస్తోందంటే,***

ఇవాళ ప్రొద్దున్నే నేను న్యూస్ పేపర్ కటింగ్ ఒకటి చూపించాను.

ఫారిన్ వెళ్ళి డబ్బు సంపాదించుకొంటున్నటువంటి గ్రూపులలో భారతీయ సంస్కృతికి సంబంధించిన ఈ వాస్తు, జ్యోతిశ్శాస్త్రము వీటిని నేర్చుకుని అక్కడ ప్రాక్టీస్ చేస్తున్న ఒక గ్రూపు మిగతా ఈ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గ్రూపుల్ని అధిగమిస్తోంది అని. అది న్యూస్ పేపర్ రిపోర్ట్, మనం కల్పించుకొన్న రిపోర్ట్ కాదు.

కాని మీకు ఆ విద్య రావాలి. నాకు జ్యోతిషం అని అనటం వచ్చు అంటే సరిపోదుకదా! ఆ విద్య రావాలి.

✧ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నేర్చుకున్న వాళ్ళు ఉద్యోగం కోసం అడుక్కుంటూ ఉంటే, వాడికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రాదు అని అర్థం.

-- బిజినెస్ మానేజ్‌మెంట్ చదివి ఉద్యోగం కావాలి అనేటటువంటి వాడికి బిజినెస్ చేయటం రాదు అని అర్థం.

-- బి.టెక్. కోర్సు చదివి కంపెనీ పెట్టలేని వాజమ్మ చదువుకున్నా ఒకటే, చదువుకోలేకపోయినా ఒకటే.

ఆధ్యాత్మికత కూడా అంతే. ఆ విద్య నేర్చుకోవాలి. పేర్లు తెలిస్తే సరిపోదు.

✻ కాని ఆధ్యాత్మిక విద్యలో ఉన్న గొప్పతనం ఏమిటీ అంటే,

అది నిత్యనూతనం.

-- జ్యోతిశ్శాస్త్రం ఉంది, అది ఎప్పుడూ ఉపయోగపడుతుంది.

-- వాస్తు! ఎప్పుడూ ఉపయోగపడుతుంది.

-- ఆయుర్వేదం ఉంది, అది ఎప్పుడూ ఉపయోగపడుతుంది.

-- వేదాలు ఉన్నాయి, అవి ఎప్పుడూ ఉపయోగపడతాయి.

కానీ వేదాలు అంటే ఏమిటో చాలా మందికి అర్థం కావటంలేదు, వచ్చిన పెద్ద గొడవ అది.

వేదాలు పుస్తకాలలో లేవు, అవి అబిరుషేయాలు మొర్రో అని మొత్తుకుంటూ వుంటే, "వేదాలు మీద చాలా మంచి బుక్ వచ్చింది మాస్టారు" అని నాకు చూపిస్తూ ఉంటారు.

వేదాల మీద మంచి బుక్ రాదు. వేదాలను ఉపయోగించుకునే విధానాలు మీరు క్రొత్త క్రొత్తవి కనిపెట్టవచ్చు. ఏం చెప్తున్నానో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

ఎలక్ట్రిసిటీని క్రొత్త క్రొత్తగా నువ్వు ఉపయోగించుకోగలవుకాని, ఎలక్ట్రిసిటీ యొక్క ధర్మాలు నువ్వు మార్చలేవు.

ఏ సైంటిస్ట్ అయినా ఎలక్ట్రిసిటీ యొక్క ధర్మాలను మార్చగలడా?

***ఎలక్ట్రిసిటీ ధర్మాలు ఎక్కడున్నాయి?***

ప్రకృతిలో ఉన్నాయి. కొన్ని నీకు తెలుసు, కొన్ని నీకు తెలియవు.

ఇప్పటి వరకు మనకు తెలిసున్నటువంటి ఎలక్ట్రికల్ నాలెడ్జ్ ఏమిటంటే, ప్లాస్టిక్ లోంచి కరెంటు వెళ్ళదు అని.

***ఇప్పుడు సైంటిస్టులు ఏమంటున్నారు?***

ప్లాస్టిక్ తీగలోంచి కూడా కరెంటు ప్రవహింపచేయవచ్చు అని.

అంటే అదేదన్నా క్రొత్త ఎలక్ట్రిసిటీయా?

నీకు తెలియని ఎలక్ట్రిసిటీ యొక్క ఒక క్రొత్త కోణాన్ని మీరు దర్శించగలిగారు. వేదాల మీద వచ్చే పుస్తకాలూ అలాంటివే.

✻ ఈ వేదాలను మానవజాతికి అవగాహన చేయటానికి వ్రాసిన ఒక ప్రాక్టికల్ వర్క్ బుక్ "రామాయణం".

వర్క్ బుక్‌లో థీరీలుండవు. యూ డూ దిస్ అంటాడు. వోల్ట్ మీటరు పెట్టు, ఎమిటర్ పెట్టు, రెసిస్టెన్స్ పెట్టు, వైర్లు ఇలా కలిపితే ఈ రిజల్ట్ వస్తుంది అంటాడు. ఆ రిజల్ట్ రాలేదంటే మొత్తం సైన్స్ తప్పా?

మా లేబరేటరీస్‌లో ఒకోసారి మాకూ రిజల్ట్స్ రావు. అప్పుడు "పుస్తకాన్ని తీసి బయట పారేయండి, మేము ఇది చదవం, మేం ఇది నేర్చుకోం, డౌన్ డౌన్ ఫిజిక్స్, డౌన్ డౌన్ కెమిస్ట్రీ" అని వాటి మీద అలగం.

ఏం చేస్తాం? అసలు ఎందుకు అది పనిచేయటం లేదు అని అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తాం.

ఒకవేళ ఆ విజ్ఞానము వెనకాతల యుగయుగాల వ్యక్తుల యొక్క స్వానుభవాలు ఉంటే, అసలు దాన్ని దాటే చేయక్కర్లేదు కదా! క్రొత్తదేం కాదది. ఉగాది నాడు మనం అర్థం చేసుకోవాల్సింది అది.

- వేదాలను మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగించుకోవాలో రామాయణం చెప్తుంది.
- ఉపయోగించుకుంటే రాముడివి అవుతావు. ఉపయోగించుకోకపోతే రావణాసురుడివి అవుతావు.

"రావణాసురుడిని అవను, నేను కుంభకర్ణుడ్ని అవుతాను!"

నువ్వు అవు. సైన్స్ రెండూ చెప్తుంది. దానికి రాముడు గొప్పా, రావణాసురుడు గొప్పా? అనేం ఉండదు. అది నీ నిర్ణయాలు. సైన్స్ ఏం చెప్పదు.

ముట్టుకుంటే షాక్ కొడుతుంది, ఇలా ఈ ఈ రకంగా ఉపయోగించుకుంటే ఈ ఈ ఫలితాలు వస్తాయి అని చెప్తుంది.

కాని ఉపయోగించుకోవటానికి దాన్ని ఉపయోగించుకొనే విధానం తెలియాలి.

- ఆ విధానం తెలియటానికి మాండూక్యోపనిషత్ ఉపయోగపడుతుంది.

మాండూక్యోపనిషత్ అంటే మళ్ళా మనకి చాలా కన్‌ఫ్యూజింగ్‌గా ఉంటుంది. దాన్నే భాగవతం అంటే అసలు కన్‌ఫ్యూజన్ ఉండదు. మాండూక్యోపనిషత్‌లో పన్నెండు సూత్రాలు ఉన్నాయి, భాగవతంలో పన్నెండు స్కంధాలు ఉన్నాయి.

కానీ ఏం చెప్తున్నానో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

- ప్రస్తుత పరిస్థితులలో సంపూర్ణ మానవ జాతికి రెండే రెండు ఆప్షన్స్ ఉన్నాయి. మూడో ఆప్షన్ లేదు. ఇంకా కరెక్ట్‌గా చెప్పాలంటే ఒకటే ఆప్షన్ ఉంది.
- <u>వేదవిజ్ఞానాన్ని తెలుసుకొని సుఖంగా జీవిస్తూ, నీ చుట్టుప్రక్కల వాళ్ళతో కలిసి మెలిసి జీవించు.</u>

"జీవించను."

గెటవుట్!

లా (Law) లో కూడా ఏం చెప్తారంటే, నాకు తెలీదు కనక నేను ఆ పని చేశాను, నాకు తెలిస్తే ఈ పని చేసివుండేవాడ్ని కాదు అంటే ఒప్పుకోదు. ఇగ్నోరెన్స్, అజ్ఞానము వల్ల నేను చేశాను అంటే కుదరదు.

✻ ఇక్కడ అజ్ఞానం లేద్ ాలు. కావాలని మానవజాతి గంగలో దిగుతోంది.

దిగితే గురువులకి ఏదో అయిపో తుంది అనే చాలా పెద్ద భ్రమ ఉంది.

శిరిడీ సాయి పారాయణ అఖండంగా జరగాలి బాబా అంటే ఏం చెప్తారో తెలుసా? శిరిడీ సాయియే చూసుకుంటాట్ట.

✻ శిరిడీ సాయి పారాయణ సాయికి ఎందుకో నాకు అర్థం కాలేదు. అలాంటి మానవులం మనం.

అంటే సాయి చరిత్ర పారాయణ ఎవడు చూసుకోవాలి? ఆయన చేయించాలి!

☺ చేస్తాం! కాని ఫలితం మనకి రావాలి, ఆయనకి రాకూడదు.

శ్రీ ఎంత నీచమైనటువంటి మనస్తత్వం ఆధునిక మానవజాతికి ఉన్నదో మీరు అర్థం చేసుకోండి.

-- అది ఆధ్యాత్మికత ముసుగులో ప్రచా రం అవుతోంది. దాన్ని అపనివకండి.

మనల్ని మనం స్పష్టంగా గుర్తించు కుందాం. మనల్ని మనం అనవసరంగా చాలా మంచి వాళ్ళం అనుకోకండి.

😐 చేతకాక మంచివాళ్ళం.

నేను మా టీ.జే.పి.ఎస్. కాలేజీలో జాయినయినప్పుడు హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్‌గా కె.ఎస్.ఆర్. కృష్ణమూర్తిగారని ఉండేవారు. "రామకృష్ణా! తలుపులకి తాళం ఎందుకు వేస్తామో తెలుసా?" అన్నాడు.

మనం ఎక్కడికి అయినా బయటకి వెళుతున్నప్పుడు తలుపుకు తాళం ఎందుకు వేస్తాం? దొంగాడు ఎలాగూ పడతాడు, పడ దల్చుకున్నవాడు తలుపు బ్రద్దలుగొట్టి వెళ్ళి పోతాడు. ఆయన చెప్పిన వివరణ నాకు ఇప్పటికీ గుర్తుంది.

☺ మామూలు మనిషికి కూడా తలుపు తెరచివుంటే దొంగతనం చేయాలన్పి స్తుందట. వాడు దొంగతనం చేయ కుండా తాళం వేయాలట.

తలుపు బ్రద్దలుకొట్టి లోపలికి వెళ్ళి పోయేవాడిని తాళం ఏం ఆపుతుంది? కాని సోకాల్డ్ మంచివాళ్ళు ఉన్నారు చూశావా? ...

రోడ్డు మీద నడుస్తూవుంటాం, పది రూపాయల నోటు కనిపిస్తుంది. మామూ లుగా తీసి జేబులో పెట్టుకోవచ్చు, ఎవరూ మన వైపు చూడరు. కాని ఎంత అవస్థ పడ

పోతామో! చుట్టుప్రక్కల చూసి, ఎవడూ చూడకపోతే, మిగతావాళ్ళ సంగతి తెలీదు, నా సంగతి చెప్పుకుంటున్నాను. ఎవడూ చూడకపోతే జేబులో పెట్టేసుకుంటాం. ఎవ డైనా చూస్తే "ఇది మీదా?" అని అడుగుతాం.

మన యొక్క మనస్సుల్ని మనం చాలా స్పష్టంగా అవగాహన చేసుకుందాం.

**ఎందుకంటే,**

- ❊ నువ్వు ఎక్కడున్నావో తెలిస్తే చాలా ఈజీగా ముందుకెళ్ళిపోగలవు.
- -- మన గురించి మనకి భ్రమలొద్దు.

అది గొప్పా, తప్పా, అది ఇంపార్టెంట్ కాదు. నువ్వు ఎక్కడున్నావు?

- ❊ నీ మాటలు కాదు ఇంపార్టెంట్.
  నీ చేతలు ఇంపార్టెంట్.

అది ఎప్పుడూ గుర్తుంచుకోండి, నువు ఏం చేస్తావో నీ చేతలే చెప్తాయి. కబుర్లు అందరూ బాగానే చెప్తారుగా!

పేపర్లో చూడండి, కాస్త అన్యాయం అయిపోతే గవర్నమెంట్‌ని దింపేయాలి అంటాడు. వాడు ఎవడో చాలా గొప్పవాడు అయినట్టు. వాడి వెనకాతల బ్యాక్‌గ్రౌండ్ అంతకంటే పెద్ద బ్యాక్‌గ్రౌండ్ ఉంటుంది.

అందుకే సినిమాలు వాళ్ళు చాలా కరెక్ట్‌గా పట్టుకుంటారు. ఏదో పాట ఉంది కదా, "చవటాయను నేనే, నీ కంటే పెద్ద చవటాయను నేనే." అది న్యూస్‌పేపర్లో వేసుకొని మనం చాలా గొప్ప మానవజాతి అని చెప్పుకొంటున్నాం. అంతేగా జరుగు తోంది, మీరు పేపరు చూడండి. మానవ జాతి యొక్క లక్ష్యం అది కాదు.

మరి అయితే ఎలా?

- ❊ చాలా స్పష్టంగా మార్గం ఉంది.
  యుగయుగాలుగా ఆ మార్గం ఉంది.
- -- ఒక శాశ్వత, సనాతన, నిత్యనూతన మైనటువంటి మార్గం ఎప్పుడూ ఉంది.
- ❊ ప్రతీ సూర్యోదయంతో పాటు 'రామా యణ కిరణాలు' క్రిందకి దిగుతాయి.
- -- ప్రతీ సూర్యాస్తమయంతో పాటు ఆ 'రామాయణ కిరణాలు' లయం అవు తాయి. నాశనం అవ్వవు.

ప్రతీ రోజు జరుగుతుందది. యుగ యుగాల చరిత్రని నేను మాట్లాడటం లేదు.

- ❊ అంచేత ఏ రోజు కావాలంటే ఆ రోజు నీ నిర్ణయాన్ని మార్చుకోవచ్చు.
- -- కాని మార్చుకోవలసింది మాత్రం నీవు.

అది చాలా జాగ్రత్తగా అర్థం చేసు కోండి. ఇది అర్థం చేసుకోవటంలో చాలా ధైర్యంగా మీరు ఒక నిర్ణయం తీసుకోవాలి.

- ❊ బాధ్యత మీరు వహించాలి.
  బాధ్యత మీకు ఎవడూ ఇవ్వడు.

చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. శిరిడీ సాయిని ఎపడో వచ్చి ప్రపంచంలో ఉన్న వాళ్ళ కష్టాలన్నీ తీర్చమని ఆయన్ని అడగలేదు. ఆయనంతట ఆయన దాన్ని తన మీద వేసుకున్నాడు.

**ఆధ్యాత్మిక జగత్తు అంటే,**

✳ బాధ్యతను స్వయంగా నిర్ణయించుకొని మీతో ఎవరైనా కలిసివచ్చినా, కలిసి రాకపోయినా ముందుకు వెళ్ళిపోతూ ఉండటమే ఆధ్యాత్మికత.

మిగతా ఆధ్యాత్మికత నిర్వచనాలు, దేవుడు, దెయ్యం, గురువులు, ఇవి మనకి అక్కర్లేదు. ఇది అవగాహన చేసుకోండి.

ఆధ్యాత్మికత అంటే బాధ్యత నువ్వు స్వయంగా వహించాలి.

"మా నాన్న నాకు కావలసినట్టు చేయటంలేదు, మా అమ్మ నాకు కావలసినట్టు చేయటంలేదు, మా తమ్ముడు నా మాట వినటంలేదు, మా నాన్నగారు నా మాట వినటంలేదు! ................."

ఇవి కుదరదు.

☝ నీకు దమ్ముంటే,
జంతువుగా కాకుండా మానవుడిగా జీవించదల్చుకునే దమ్మువుంటే,

-- ఫేస్ ద మ్యూజిక్! సంగీతాన్ని నువ్వు ఎదుర్కోవలసిందే.

***ఎక్కడ్నుంచి వచ్చింది ఆ సంగీతము?***

నీ నుంచి ఆవిర్భవిస్తున్నది.

అది ఎన్ని సార్లు చెప్పినా అవగాహనకి రావటం లేదు. నిర్ణయించుకోవలసింది మీరు. నేను కాదు, గురువులు కాదు, మీరు నిర్ణయించుకోవలసింది.

✳ కాని మీ నిర్ణయాలు ఎప్పుడు సక్రమంగా ఉంటాయి అంటే,
"ఇప్పుడు ఉన్నటువంటి ప్రతీ పరిస్థితికీ కూడా నువ్వే కారణము!" ఆ భావన.

బయటవాళ్ళను ఎవరినైనా బాధ్యత వహింపజేసేటట్టు నీ మనసులోకి ఆలోచన వచ్చినా, తప్పు దారిలో వెళ్ళిపోయావు. ఇది మీరు చాలా నిరంతరం గుర్తుంచుకోవాలి. అందుకు ఆ పాటలు మిమ్మల్ని పాడమనేది.

చిత్రకార్ హమ్ నయే .........

నువ్వు క్రొత్త బొమ్మలు గీస్తే, ఆ క్రొత్త బొమ్మ ఇతరులకు అర్థమవటానికి ముందు ఆ క్రొత్త బొమ్మ ఏమిటో నీకు అర్థమవ్వాలిగా! మన మనస్తత్వం! చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

ఇది అందరికీ వర్తిస్తుంది.

మీకూ, నాకూ కాదు. మానవ శరీర ధారి అయినటువంటి, ఐదవ దీక్ష పూర్తి కానటువంటి ప్రతీ వ్యక్తికీ వర్తిస్తుంది.

✳ 5వ దీక్షను మించిన దీక్ష పృథ్వీతలము మీద లేదు.

**అంచేత ఇది ఎవరికి వర్తిస్తుంది?**

సాధారణ వ్యక్తులు, అది మానవులతో పాటు వశిష్ఠుడు వరకు ఇప్పుడు నేను చెప్పబోయేటటువంటిది అందరికీ సమానంగా వర్తిస్తుంది.

**ఏమిటి మనకి అర్థమవ్వవలసినది?**

చాలా జాగ్రత్తగా ఆ పాయింట్ అర్థం చేసుకోండి. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులకి బయటివాడు ఎవడూ కారణం కాదు.

బయటివాడు కారణం అని మీకు అనిపిస్తుంది. కుటుంబంలో అయినా, వ్యక్తిగతంగా అయినా, సామాజికంగా అయినా వాటికి బయటివాడు కారణం కాదు. మళ్ళీ మళ్ళీ దాన్ని అర్థం చేసుకోండి.

దీని యొక్క సైడ్ ఎఫెక్ట్ ఇప్పుడు మీరు అది ప్రాక్టీస్ చెయ్యాలి. బాధ్యత!

✳ ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులు అన్నిటికీ కూడా నీవే కారణం అయితే, సవరించుకోవలసింది ఎవరు? నువ్వే.

-- నీ కొరకు ఎవరూ సవరించలేరు. సవరించగలరని మీకొక అపోహ ఉంది.

అది అపోహ అని ఇన్ని జన్మల తరవాత కూడా అర్థంకాకపోతే, ఇప్పుడయినా అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేయండి.

పరీక్షలో మార్కులు దగ్గర్నుంచి ప్రతీ చోటా అంతే. మొన్న నేను ప్రాక్టికల్ ఎగ్జామినర్‌గా వెళుతున్నాను. కొన్ని కారణాల వల్ల నా బండి మీద వెళ్ళకుండా ఇంకొకళ్ళ బండి మీద వెళ్ళాల్సి వచ్చింది. వెళ్ళాను.

వెళితే ఏమయింది, ఆ రోజు పరీక్ష ఉన్నటువంటి వ్యక్తులలో ఒకడికి నన్ను అక్కడికి తీసుకెళుతున్నవాడు బాగా తెలుసు. వాడికి సరే నేచురల్ కదా! .....

ఇప్పుడు ఇక్కడ మనకి ఏమనిపిస్తుంది? వాడికి మార్కులు ఎందుకు వచ్చాయి? దాని వెనకాతల కారణాలేంటి? ఈ కారణాలన్నిటికీ కారణం ఏంటి? వాడి కర్మ. అంతేనా? కాదా?

అక్కడ మిగతావాళ్ళేం చేయగలరు? వీడు వేశాడు, వాడు వేశాడు అని మీకు అపోహ అంతే. ఎవడూ ఏమీ చేయలేదు, వాడి కర్మ వల్ల అలా జరిగింది.

"కాని మరి అంతా కర్మే అయితే ఏం లాభం?"

✳ కర్మ అని తెలిసినప్పుడు నువ్వు ఆ కర్మని మార్చుకోవచ్చు.

అందుకు ఇది చెప్పేది.

-- కర్మని నువ్వు మార్చుకోలేకపోతే, ఇది అంతా అనవసరం అసలు. మీకు ఈ డిస్కషనే అనవసరం. కదా!

అంచేత మీ జీవితాలలో మీరు అనుభవిస్తొన్నటువంటివి, ఎవరైనా సరే వారు. వారి యొక్క కర్మ ఫలాన్నే అనుభవిస్తున్నారు తప్ప, ప్రక్కవాళ్ళు ఏం చేయలేరు. బాధ పడుతున్నామని నటించగలరు అంతే.

అది కూడా చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి, వాళ్ళు నిజంగా బాధపడరు.

✳ నిజంగా బాధపడగలిగేటటువంటి హక్కు గురువులకి మాత్రమే ఉంది.

***ఎంచేతంటే,***

నీ బాధ యొక్క అనుభూతి వాళ్ళు మాత్రమే చెందగలరు.

అక్కడ ఎద్దుని కొడుతూవుంటే ఇక్కడ రామకృష్ణ పరమహంసకి వాత తేలుతుంది. ఆయన బాధపడితే అర్థముంది. నువ్వు ఇక్కడేం బాధపడతావు, నటిస్తూ ఉంటావంతే. తేడా ఉంది.

అంచేత నీ యొక్క బాధ చూసి ప్రక్క వారు ఎవరో బాధపడిపోతున్నారు అని నువ్వు బాధపడటాక. అర్థమవుతోందా?

ఇది మీకు చాలా స్పష్టంగా అర్థమయితే, ఈ రామ నవరాత్రులు, ఈ 9 రోజులు మీ జీవితాన్ని మార్చేస్తాయి. ఇది అర్థమవ్వాలి మీకు. ఇది అర్థమయితే తప్ప అసలు నెక్స్ట్ స్టెప్స్ రావు. ఇవి ఫండమెంటల్ స్టెప్స్, స్విచ్ ఆన్ చేసుకోవటం అన్నమాట.

***ఏమిటి స్విచ్ ఆన్ చేసుకోవటం?***

ఉన్న పరిస్థితులకి నేనే బాధ్యుడ్ని.

***అంచేత పరిస్థితుల్ని ఎవరు మార్చుకోవాలి?***

నేనే మార్చుకోవాలి.

కానీ ఈవాళ జరిగిన సంఘటనల వెనకాతల నీ ఎన్ని జన్మల కర్మ ఉంది?

ఒక జన్మ కర్మ కాదుకదా!

✳ అనేక జన్మల ప్రారబ్ధం, అనేక జన్మల అజ్ఞానాంధకారం దాని వెనుక ఉంది.

-- మరి ఈ క్షణంలో మార్చటానికి "ఈజ్ ఇట్ పాజిబుల్?"

శ్రీ దానికి ఋషులు చెప్పేది ఏమిటంటే,

-- ఎస్! ఇటీజ్ పాజిబుల్. నీ భవితవ్యతను నువ్వు తక్షణమే మార్చేసుకోవచ్చు.

నేను చాలా సార్లు మీకు ఒక ఉదాహరణ ఇచ్చాను. మనం బయటకి వెళ్ళాం, కుడివైపు వెళితే అటువైపు ఎక్కడికో వెళ్ళిపోతారు. ఎడమవైపు వెళితే అటువైపు ఎక్కడికో వెళ్ళిపోతారు. కుడివైపు వెళితే వచ్చే గమ్యం ఎక్కడో ఉంటుంది. ఎడమవైపు వెళితే వచ్చే గమ్యం ఎక్కడో ఉంటుంది.

✳ కాని అంత దూరదూరంగా, విపరీత దిశలలో ఉండేటటువంటి గమ్యానికి అంకురార్పణ ఎక్కడ జరిగింది?

ఈ క్షణంలో జరిగింది.

నువ్వు ఇటా, అటా? అంతే!..దాని తరవాత ఇంక నువ్వు చేసేదేం లేదు.

అంచేత కర్మని మార్చుకోవటం ఎంత సింపుల్లో అవగాహన వచ్చిందా?

- ❋ కాని మార్చాను అనుకొని మారకపోతే? ఆ ప్రమాదం ఉంది.
- -- అదే అలవాట్లు, అదే ఆలోచనాసరళి, అన్నీ అలాగే పెట్టుకొని నా జీవితం మారలేదు అంటే ఏం మారుతుంది?

**మారవలసింది ఏమిటి?**

మీ ఆలోచనలు మారాలి.

ఆలోచించే విధానం మారాలి.

ఆలోచించే విధానం మార్చటానికి నువ్వేం చేయక్కర్లేదు. ఆలోచించే విధానం మార్చటానికి నువ్వు ఏం కష్టపడాలి?

చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. దానికే నిన్న అచ్చయిన "మూర్తీభవించిన శాశ్వత, సనాతన, నిత్యనూతన సంస్కృతి శ్రీరామశర్మ ఆచార్య" పుస్తకాన్ని మీకు టెక్స్ట్ బుక్‌గా పెట్టాం.

మీరు మీ ఆలోచనలు మార్చటానికి కావలసిన ప్రాక్టికల్ టిప్స్ నేను ఇస్తున్నాను.

- ❋ మొట్టమొదట మీరు దేనికి అన్సర్ చేసుకోవాలి అంటే,

**సంస్కృతి అంటే ఏమిటి?**

- ❋ భారతీయ సంస్కృతికి, విదేశీ సంస్కృతికి ముఖ్యమైన తేడా ఏమిటి?

ఏదైనా చెప్పొచ్చు. ఆల్ అన్సర్స్ ఆర్ కరెక్ట్. మీరు చెప్పిన అన్సర్‌తో పాటు నేను ఇంకొక అన్సర్ కలుపుతానంతే. అంచేత ఇందులో తప్పు అన్సర్లు ఏం ఉండవు, యాడెడ్ అన్సర్స్ అవుతాయి.

కాని మీకు చాలా పరిపూర్ణమైన అవగాహన ఉండాలి. నేను ఇప్పటి వరకు ఏం చెప్పానో అర్థమౌతోందికదా!

- ❋ భారతీయ ఆధ్యాత్మికత మీ ప్రారబ్ధ కర్మను పూర్తిగా మార్చివేయగలదు.

**మార్చివేయటానికి మొదటి బేసిస్ ఏం కావాలి?**

- ✧ మీరు ఉన్న ఈ క్షణము యొక్క స్థితికి కారణము ఎవరికి వారే.
- -- ఎవరికి వారే అనే భావన ఎప్పుడైతే వస్తుందో, ఎవరికి వారే మార్చుకోవాలి. మార్చుకోవటానికి కావలసిన ప్రేరణ, మార్చుకుంటే ఎలా ఆచరించాలి?

చెప్పటానికి "మంచిగా ఉండు!" అని చెప్తాం. మంచిగా ఉండు అంటే ఏమిటని?

డయాబెటిస్ ఉన్నవాడికి "ఇవాళ పండుగరోజు, స్వీట్ తినకపోతే ఎట్లా? మీ నోరు తీపి చేస్తున్నాను" అని ఒక పంచదార వాడు ముద్ద పెట్టాడు. వీడు ఏమవుతాడు? అంచేత ఆచరణ.

❋ ఆ ఆచరణ గురించి రామాయణం చెప్తుంది, రామనవరాత్రులతో ఉగాది స్టార్టవటానికి కారణం అది.

-- పునర్వసు నక్షత్రము, గురుగ్రహము, ఆ లింక్స్ అన్నీ మనం మెల్లిమెల్లిగా ఈ నవరాత్రులలో తెలుసుకుందాం.

***కాని ఫస్ట్ స్టార్టింగ్ పాయింట్ నేను ఏం చెప్తేను?***

జీవితవిధానం మారటానికి నువ్వు ఆలోచించే విధానం ముందు మార్చుకోవాలి.

***ఎలా మార్చుకోవాలి అనుకున్నాం?***

❋ నువ్వు చేయలేదు కనక నేను ఇలా ఏడ్చాను అని అనటం మానేయండి.

శ్రీ ఇతరులు ఎవరూ కూడా మిమ్మల్ని బాగు చేయలేరు, పాడు చేయలేరు. అది ఇంపాజిబుల్.

"మరి వాడు చేశాడే!"

చేసినట్లు అన్పిస్తుంది.

❋ కాకీ వాలింది, పండూ పండింది.

-- అది పండకపోతే, రాలటానికి సిద్ధంగా లేకపోతే ఈ కాకిగారు ఏం చేయలేరు.

శిరిడీసాయి దగ్గర ఒక వ్యక్తికి కాలి మీద కురుపులేచింది. కాకి వచ్చి పొడుస్తుం దిలే, అప్పుడు తగ్గిపోతుందంటాడు సాయి. సరే ఆ కాకి వాడిని పొడిచింది, బాగానేవుంది.

ఇంతకీ ఆ కాకి పొడవటం మంచిది అయిందా, చెడ్డది అయిందా?

అంచేత అక్కడ కాకి పొడవటం ఇంపార్టెంట్ కాదు. నీ కర్మ ఎలా ఉంది అన్నది ఇంపార్టెంట్. ఇది చాలా జాగ్రత్తగా మీరు అర్థం చేసుకోండి.

***కానీ కర్మ అంటే ఏమిటి?***

నువ్వు చేసుకున్న పనులేకదా!

❋ అంచేత కర్మని మార్చాలి అంటే ఏం చేయాలి? మీరు పనులు చేయాలి.

ఆ పనులు ఎలా చేయాలి అనే దానికి నేను మీకు పాయింట్స్ చెప్తున్నాను.

దాంట్లో భాగంగా సంస్కృతి అంటే అర్థమేమిటి? ఎందుకు సంస్కృతి గురించి భారతీయ సంస్కృతి, విదేశీ సంస్కృతి అని మనం ఇంత గందరగోళం పడుతున్నాం? దాన్ని ఇంక మీరు చెప్పండి.

అసలు సంస్కృతి అంటే ఏమిటి?

***మన సంస్కృతి ఎంత గొప్పగా ఉంది అంటే,***

ఒక ఊరికి వెళ్ళాన్నేను. మాకు బాగా కావలసిన వాళ్ళ ఇంటికి వెళ్ళాను. ఆయన పెద్ద హిందుత్వ అభిమాని. ఆయన పిల్లలు నేచురల్‌గా హిందూయిజమ్ గురించి చాలా గొప్పగా మాట్లాడతారు.

సాయంత్రం ఏదో మీటింగ్‌కి వెళ్ళాల్సి ఉంది, "మీటింగ్‌కి ఎన్ని గంటలకి వెళ్ళాలి, సాయంత్రం ఆరున్నరకే కదరా?" అన్నాన్నేను. "ఇంగ్లీష్‌లో చెప్పు!" అన్నాడు.

ఆరున్నర అంటే వాడికి తెలియలేదు.

☺ నేను మొట్టమొదటిసారి చాలా ఆనందించాను. ఫారిన్ వెళ్ళలేదు అనే బాధ నాకు ఆ రోజు పోయింది.

***ఎంచేతంటే,***

ఆరున్నర గంటలు అన్నదానికి ఇంగ్లీషులో చెప్పవలసిన పిల్లలున్న హిందుత్వ అభిమాని కుటుంబం ఉంది అంటే,

మనస్సుకి, ఆచరణకి ఎంత తేడా ఉంటుందో మీరు ఆలోచించుకోండి.

దాటి లేదు, మీరు ఆ ఊరికి వెళ్ళి అడగండి, కచ్చితంగా వాళ్ళు ఆయనంత హిందుత్వాన్ని అభిమానించే వ్యక్తి ఉండరు అని చెప్తారు. ఇవంతా నిజంగా జరిగిన సంఘటనలు. నోటి మాటలు కాదు.

ఆరున్నర అంటే తెలియదు, నేను మళ్ళా ఇంగ్లీషులో ఏం చెప్పాలి వాడికి అని ఆలోచించాల్సి వచ్చింది. సిక్స్ అండ్ హాఫ్ చెప్పాలా, సిక్స్ ఓ క్లాక్ అనాలా, ఎ.ఎమ్. అనాలా? అక్కడ చాలా గందరగోళాలు ఉన్నాయిగా!

నేను మీకు సంస్కృతి గురించి చెప్తున్నాను. సంస్కారాల గురించి చెప్తున్నాను.

సంస్కారం అంటే?

సంస్కారం అనే దానికి ఇది మీకు ఒక ఉదాహరణ ఇద్దామనుకున్నాను.

<u>హిందువులమే,</u>

కానీ మన పిల్లలు ఇంగ్లీషు చదవాలి.

<u>హిందువులమే,</u>

కానీ మనం అమెరికా వెళ్ళాలి.

<u>మనం చాలా గొప్పవాళ్ళమే,</u>

కానీ వాళ్ళ ఊడిగం చేయాలి.

***సంస్కారం ఏమిటి మనది?***

బానిస సంస్కారము.

ముందు మన మీద మనకి చాలా స్పష్టంగా అవగాహన రావాలి.

☝ మనం బానిసలమే. లేకపోతే నువ్వు అసలు అలా మాట్లాడవు.

మిగతా దేశాల్లో చాలా మంది ప్రైమ్ మినిష్టర్స్, ప్రెసిడెంట్స్‌కి ఇంగ్లీష్ రాదు. ఏం చేస్తారు వాళ్ళు?

మరి మన దేశంలో?

☝ ఇంగ్లీషు రాకపోతే ఎంత హీనంగా చూస్తామో, మన వాళ్ళనే మనం.

<u>బానిసత్వపు సంస్కృతి యొక్క దెబ్బ అది.</u>

మీకు అది అర్థమవ్వాలి.

మీ జీవితాలు మారాలి అంటే, మీ కర్మ మారాలి అంటే, మీరు ఆలోచించే దిశ చాలా స్పష్టంగా ఉండాలి.

సంస్కార హీనులం మనం.

అసలు సంస్కృతే లేదు మనకి.

ఇంతకీ సంస్కృతి అంటే ఏమిటని?

ఎవరైనా ఆ నిర్వచనం చెప్పగలరా? మీరు అది వ్రాసుకొని కంఠతా పట్టి మళ్ళా నాకు చెప్పాలి. ఎందుకంటే, ఇంక మిమ్మల్ని నమ్మటానికి నాకు అనుమానంగా ఉంది. అంచేత వ్రాసుకోండి.

***సంస్కృతి అంటే,***

నిశ్చిత దేశ కాల వ్యవస్థలో ఒక మానవ సమూహము చాలా దీర్ఘకాలం పాటు జీవిస్తే ఏర్పర్చుకొన్నటువంటి నియమ నిబంధనలు.

ఇంత చెప్పినపుడు నా సంస్కారం గురించి కూడా చెప్పుకుంటే మంచిదికదా! 16 సంస్కారాలు ఉన్నాయని నాకు తెలుసు. కాని ఇప్పుడు మీరు నన్ను దయచేసి అడక్కండి, ఆ 16 సంస్కారాలు ఏమిటో నాకు తెలియవు. అవి మన సంస్కారాలు.

అవి ఎవరికీ తెలియదనుకుంటాము. అంచేత నలుగురితో పాటు నేనూ ఉన్నానని ఆనందించాల్సిందే తప్ప, నేనూ సంస్కారహీనుడ్నే. ఏమిటంటే గొప్ప, మీకూ రాదుగా!

సంస్కారం అంటే ఏమిటో అర్థమైందా? 16 సంస్కారాలు ఉన్నాయి.

- భారతీయ సంస్కృతి 16 సంస్కారాలు మీద ఆధారపడినటువంటి ఒక దివ్యమైనటువంటి భవనం.

***సంస్కారాలంటే నేను ఏం చెప్తాను?***

- ఒక మానవ సమూహం వేలాది సంవత్సరాలు జీవిస్తే, అది ఒక ఆచార ప్రణాళిక డెవలప్ చేసుకుంటుంది. ఆ ఆచార ప్రణాళిక "సంస్కారం".
- -- మన నెత్తురులో దానిసత్వ సంస్కారాలు ఎలా ఉన్నాయో, అలాగ అది నెత్తురులో ఉంటుంది.
- స్వతంత్ర భారతదేశంలో ఇంగ్లీషు రాకపోతే ఎంతో నీచంగా చూస్తాం.
- -- వీడికి తెలుగు రాకపోవచ్చు, కాని ఇంగ్లీషు రావాలి. ఇటు వీడికి రెండూ రావు, తమాషా అది.

సంస్కరింపబడుట అన్నది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. సంస్కృతి అంటే ఇప్పుడు అర్థమయిందికదా మీకు!

***అంటే ఏంటన్నమాట,***

- నిరంతరంగా ఒక దేశ కాల పరిస్థితుల్లో జీవిస్తోన్న మానవీయ చేతనత్వములు సహజంగానే ఒక జీవించే విధానాన్ని ఏర్పర్చుకుంటాయి.
- అవి మూడు ధారలుగా మనకు అందజేయబడ్డాయి.
- -- రామాయణము, మహాభారతము, భాగవతము.

ఇవి మన సంస్కృతి.

శ్రీ ఈ మూడింటి ఆధారంగా జీవిస్తే, ఋషుల యొక్క సంతతిగా నువ్వు గుర్తించబడతావు.

అలా మనం జీవించటం లేదు.

***మన జీవనవిధానం దేని మీద ఆధారపడివుంది?***

❋ బానిసత్వపు సంస్కృతి మీద ఆధారపడివుంది. మనము బానిసలమే.

"మావాడు చదువుకున్నాడు, వాడికి నౌఖరీ కావాలి."

బానిసత్వము!

***అది ఎవరి దగ్గరికి వెళ్ళి అడుగుతున్నావు?***

❋ స్వతంత్రంగా జీవించు అని చెప్పే వ్యక్తి దగ్గరికి వెళ్ళి, నేను బానిసగా బ్రతుకుతాను నీ ఆశీర్వాదాలు కావాలి అంటే,

-- వాడి యొక్క మనఃస్థితి మీరు ఎప్పుడైనా ఆలోచించారా?

***ఎందుకు ఆలోచించటం అంటే,***

అసలు స్వతంత్రంగా జీవించటం అనేది మనకు తెలిస్తేకదా ఆలోచించటానికి.

ప్లేటో ఒక గ్రీక్ ఫిలాసఫర్. ఆయన మానవ జీవితాలు గురించి ఒక ఉదాహరణ ఇచ్చాడు. ఒక గుహ ఉంది. ఆ గుహాలో ఒక మానవ సమూహం జీవిస్తోంది.

***ఎలా జీవిస్తోంది ఆ మానవ సమూహం?***

గుహాకి ఒకే ఎంట్రన్స్ ఉంటుంది కదా! గుహ లోతుగా ఉంది. వీపు ఎప్పుడూ గుహాద్వారం వైపే ఉంది. అంటే వాళ్ళు గుహ ద్వారాన్ని చూడటంలేదు, ఎదురుగా ఉన్న గుహ గోడల్ని చూస్తున్నారు.

వెనకాతల నుంచి సూర్యుడు ఉదయించినప్పుడు వెలుగు వస్తూవుంటుంది, అస్తమించినప్పుడు పోతూ ఉంటుంది. వీళ్ళ వీపు ఎప్పుడూ గుహాద్వారం వైపే ఉంది, అందేత వాళ్ళు సూర్యుడ్ని, అదీ చూడరు.

***ఇంకా ఏంటట కండిషను?***

వీళ్ళ అందరి కాళ్ళు, చేతులు కూడా కట్టేసున్నాయి. సీలింగ్‌కో, వేలకో, ఎలా కట్టున్నాయో, కట్టున్నాయి. అంటే వాళ్ళు వెనక్కి తిరిగి చూడాలన్నా ఆ ద్వారాన్ని చూడలేరు.

కాని వీళ్ళ కదలికలున్నాయి కదా, ఈ కదలికలు గోడ మీద పడుతూవుంటాయి. అనంతకాలం పాటు అలా జీవిస్తూవుంటే ఇలా కదిల్తే ఇదైనట్టు, అలా కదిల్తే అదైనట్టు ఆ కదలికలకి వాళ్ళకి అర్థం తెలుస్తుందికదా!

❋ అలాంటి బంధిఖానాలో ఉన్న జీవితాన్ని మీరు అర్థం చేసుకుంటే, అది ఒక డిక్టేటర్ జీవిస్తున్న జీవితం అన్నాడు.

మీరూ నేమా కాదు, శాసకుడు.

***ఎలాంటి శాసకుడు?***

హిట్లర్‌లాంటి శాసకుడికి ఆయన అంత ప్రీడమ్ ఇచ్చాడు.

నాడు నందనవనంలో అందమైన పూలతోటలో ఫ్రీగా తపస్సు చేసుకుంటున్న వాడి దగ్గరకి వెళ్ళి, స్వాతంత్ర్యం అంటే ఎలా ఉంటుంది అని అడిగితే వాడికేం చెప్తాడు?

- ✳ మన సంస్కృతి ఆ ఋషి సంస్కృతి. అది అర్థం చేసుకోండి.
- ఔ ప్లేటో చెప్పిన ఈ సంస్కృతి నుంచి నందనవనంలో ఉన్న ఋషి సంస్కృతి వేపు వెళ్ళటానికి కావలసిన నిర్ణయం మీరు ఈనాడు చేసుకోగలిగితే,
ఈ తొమ్మిది రోజుల్లో దానికి కావలసిన ఆలోచనలు మీకు వచ్చేస్తాయి.
- ✳ నడక మొదలెట్టారు, దిశ తెలిసింది, ఇంక అడుగు తీసి అడుగులు వేస్తూ ఉండటమే.

చైనీస్ భాషలో ఒక ప్రొవెర్బ్ ఉంది. అది తెలుగులో కూడా ఉండేవుంటుంది.

- ✳ ఎంత దూరం నీవు వెళ్ళాల్సినా, నీవు చేయవలసిన పని ఏమిటంటే, అడుగు తీసి అడుగువేయటమే.

దూరం ఎంతైనాకాని, నీవు మాత్రం చెయ్యాల్సింది ఏం లేదు, ఒకటే సింపుల్ వర్క్, ఒక కాలు తీయటం, ఒక కాలు వేయటం. ఇంక ఎప్పుడో అప్పుడు అక్కడికి నువ్వు చేరుకుంటావు.

"అడుగు తీసి అడుగు వేయను!"

అక్కడే ఉంటావు.

**అంచేత ఈ 9 రోజులలో మీరు ఏం చేయగలరు?**

- ◇ పరిపూర్ణమైనటువంటి స్వాతంత్ర్యం అంటే ఏమిటో అర్థం చేసుకోగలరు.
- -- అర్థం చేసుకున్న తరవాత ఆ గమ్యం వైపు వేయవలసినటువంటి అడుగులను ఎలా వేయాలో నేర్చుకోగలరు.

అది ఒక అడుగు వేయటం అయితేనేం, రెండడుగులు వేయటం అయితేనేం? ఒక అడుగు వేసినా, రెండడుగులు వేసినా ఇంక మీరు దాన్ని రిపీట్ చేసుకోవటమే.

అర్థమయిందికదా! ఇది సంస్కృతి గురించి చెప్తూ చెప్తున్నాను.

విదేశీ సంస్కృతి, భారతీయ సంస్కృతిలో ఆధారభూతంగా భేదాలు ఉన్నాయి.

- ☹ విదేశీసంస్కృతి గురించి మనం డిస్కస్ చేసుకోవద్దు. ఆల్‌రెడీ వుయ్ ఆర్ ఎక్స్‌పర్ట్స్ ఇన్ ఇట్.
- -- విదేశీయులకంటే కూడా మనకి వాళ్ళ గురించి చాలా ఎక్కువ తెలుసు.
- ✳ భారతీయ సంస్కృతిలో 3 ముఖ్యమైనటువంటి యాక్జియమ్స్ ఉన్నాయి.

**యాక్జియమ్స్ అంటే మీకు తెలుసా?**

యాక్జియమ్స్ అంటే స్వయంసిద్ధాలు. అంటే వాటిని మనం ఒప్పేసుకుంటాం.

**ఏమిటది మనం ఒప్పుకునేది?**

① మనము అమరులము.
వుయ్ కెనాట్ డై.

❋ మరి మనం చనిపోతాము అనేటటు వంటిది దేని వల్ల వచ్చింది?

విదేశీ సంస్కృతి వల్ల మనకి వచ్చింది.

**ఎందుకంటే,**

భారతీయ సంస్కృతికి మృత్యువు గురించి భయమెప్పుడూ లేదు.

అది ఒకటి అర్థం చేసుకోండి.

❋ మీ ఆలోచనా విధానంలో రావలసిన మార్పు ఏమిటి అంటే,

మృత్యువు గురించి భయం పోవటం.

**ఇంకా కరెక్ట్‌గా చెప్పాలంటే,**

నేను అమరుడ్ని అని తెలుసుకోవటం.

**దానికే అన్నాను చెప్పిన్న మాట ఏమిటంటే,**

భూమి పైన స్వర్గావతరణం.

❋ భూమిపైన స్వర్గావతరణం అన్నా, నేను చావను అన్నా ఒకటే.

② అమరులైన వ్యక్తులు జీవించేటటు వంటి ఒక కాన్స్టిట్యూషన్ ఉంటుంది, ఒక నియమావళి ఉంటుంది.

ఇప్పుడు మనం జీవిస్తోన్న నియమావళి దేని మీద ఆధారపడివుంది? ఇండియన్ కాన్స్టిట్యూషన్ మీద ఆధారపడివుంది. అమెరికా వాళ్ళది, అమెరికన్ కాన్స్టిట్యూషన్ మీద ఆధారపడివుంది. ఇలాగ ఏ దేశపు వాళ్ళ జీవితవిధానం, వాళ్ళ వాళ్ళ కాన్స్టిట్యూషన్ మీద ఆధారపడి వుంటుంది.

ఏళ్ళందరూ చనిపోయేవాళ్ళు.

✪ అమరులైనటువంటి భారతీయుల యొక్క జీవితవిధానము వేదాలు మీద ఆధారపడివుంటుంది.

ఇది రెండవది మీరు గుర్తుంచుకోవలసింది. మొదటి పాయింట్ ఏమిటో అర్థమయింది కదా,

① దట్ యూ కెనాట్ డై.
నువ్వు చావలేవు.

② రెండవది ఏమిటి? అలాంటి నమ్మకం నీకు ఉంటే, నీ జీవితం దేని మీద ఆధారపడి నడవాలి?

-- వేదధర్మం మీద ఆధారపడి నడవాలి.
-- వేద సంహితలు మీద, వేదిక్ కాన్స్టిట్యూషన్ మీద ఆధారపడి నడవాలి,
-- అపౌరుషేయమైనటువంటి ధర్మాలు మీద ఆధారపడినడవాలి.
-- మానవ నిర్మితమైన ధర్మాలు మీద మీరు ఆధారపడి ఉండకూడదు.

శ్రీ ఇవి మీలో మిమ్మల్ని మీరు సంస్కరించుకోవలసిన విషయాలు.

-- ఇవి బాగా మీ బుర్రకెక్కాలి..

③ మరి మూడవది ఈ రెండిటి ఆధారంగా వచ్చేది.

-- ఎప్పుడైతే నువ్వు అమరుడవో,

-- ఎప్పుడైతే నువ్వు వేదధర్మ సాంప్రదాయం ప్రకారం జీవిస్తావో,

-- మొట్టమొదట నీకు వచ్చేటటువంటిది డబ్బు కాదు, సుఖము కాదు,

శాంతి! పీస్!

※ మానవజాతిలో చాలామందికి అదే లేదిప్పుడు. వాడికి డబ్బు పెరుగుతోన్న కొద్దీ పీస్ పోతోంది.

అయినా వాడు డబ్బే కావాలంటాడు. అదే వాడి సంస్కారం. దానికి మనమేం చేయలేం. సంస్కృతి అన్నదానికి రిపీటెడ్‌గా నేను చెప్పేదది.

※ శాంతి కావాలి అనుకునేటటువంటి జాతి, శాంతి కావాలి అనేటటువంటి సంస్కృతిగల దేశము భారతజాతి.

శాంతి! ఆ గోల్సే మారిపోయాయి.

నీకు శాంతి ఎప్పుడొస్తుంది?
"ఉద్యోగం వస్తే."

నీకు శాంతి ఎప్పుడొస్తుంది?
"అమ్మాయికి పెళ్ళయితే."

నీకు శాంతి ఎప్పుడొస్తుంది?
"........................"

ఈ ఇవేవీ పూర్తయ్యేవి కావు. ఒకదాని తర వాత ఒకటి వస్తూవుంటాయి.

※ కాని శాంతముగా ఉన్నటువంటి వాడి యొక్క మానసికస్థితిలో ఒక అద్భుతం ఏం జరుగుతుంది అంటే,

వాడు ఆప్తకాముడు అయిపోతాడు.

**ఆప్తకాముడు అంటే అర్థమేంటో తెలుసా?**

ఎవ్వెర్ డిజైర్ ఈజ్ ఫుల్‌ఫిల్డ్.

అది ఎలా సంభవం? వినటానికి అది అసంభవం అన్పిస్తోందికదా!

కాని మీరు జాగ్రత్తగా ఆలోచించండి, న్యూ ఇయర్స్ డే నాడు రాజుగారికి ఎక్కువ ఖరీదైన కానుకలు వెళ్తాయా, అడుక్కునే వాడికి ఎక్కువ ఖరీదైన కానుకలు వెళ తాయా? రాజు అడుగుతాడా నిన్ను? అడక్క పోయినా నువ్వు ఏం చేస్తావు?

పాపం వాడొచ్చి అడుక్కుంటాడు. ఇవ్వాలనుకుని ఇవ్వవు, తమాషా అది.

ఈ అంచేత డిజైర్‌లెస్‌నెస్ గురించి నేను మాట్లాడటం లేదు. మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

-- డిజైర్‌లెస్‌నెస్ మాటతో భారతదేశాన్ని మనం తగలెట్టి పారేశాం.

-- ఈ వైరాగులు, ఈ సన్యాసులు, ఈ గురువులందరూ కలసి మొత్తము భారతజాతిని నాశనం చేసిపారేశారు.

**ఎటువంటి గురువులు?**

ప్రచ్ఛన్న వేషధారులగు గురువులు.

గురువులు పాపం మంచివాళ్ళే.

వివేకానందని ఇంగ్లాడులో ఒకడు "మీ భారతదేశంలో నకిలీ సాధువులు చాలా మంది ఉన్నారటకదా!" అని అడిగాడు.

వాడు వెళ్ళి వెళ్ళి వివేకానందని అడిగాడు, అదీ వాడు చేసిన తప్పు. "ఎస్, అయామ్ ప్రౌడ్ ఆఫ్ దెమ్" అన్నాడు.

వివేకానంద ఏం చెప్పాడో అర్థమయిందా? "అవును, వాళ్ళను చూసి నేను చాలా గర్విస్తున్నాను" అన్నాడు.

"అదేంటి?" అన్నాడు.

"నకిలీ వజ్రం ఉంది అంటే అర్థం ఏమిటి? .... అంచేత నకిలీ సాధువులు ఉన్నారంటే అర్థమేంటి? అసలీ సాధువులు ఉంటే కదా వాళ్ళనుచూసి వీడు కాపీ కొట్టేది. అయామ్ ప్రౌడ్ ఆఫ్ దెమ్, కనీసం వాడు కాపీ అయినా కొడుతున్నాడు, నువ్వు అదీ చేయటం లేదు" అన్నాడు. తిట్టాడు వాడ్ని. వాడు నకిలీ సాధువే కావచ్చు, కానీ కనీసం వాడు కాపీ కొడుతున్నాడు వాడ్ని. బాగా కాపీ కొట్టలేకపోవచ్చు అది వేరే విషయం.

* అంచేత ఈ భారతీయ సంస్కృతిలో ఈ శాంతస్థితి, ఈ ప్రశాంతస్థితి కొరకు చిన్నప్పటి నుంచి బీజాలేస్తారు.

**కాని ఆ బీజాల సరళి ఎలా మారింది అంటే,**

వైరాగ్యము అనే పేరుతో సర్వనాశనం చేసేశారు.

* వైరాగ్యంకాదు వాళ్ళు చెప్పింది, అన్ని కోరికలూ తీరాలి.

-- భారతదేశంలో కామధేనువు, కల్ప వృక్షము, పరసువేది అనే మాటలు తెలియని వ్యక్తి ఎవడూ లేడు.

-- ఇటువంటి విషయాలు గురించి మన సంస్కృతి చెప్తుంది.

**పరసువేది అంటే ఏమిటి?**

ఏదైనా తక్కువజాతి లోహాన్ని దానితో ముట్టిస్తే అది బంగారంగా మారిపోతుంది. హయ్యర్‌స్టేట్‌కి వెళ్తుంది. ఆ కథ చాలా సార్లు నేను మీకు చెప్పాను.

ఒక గురువుగారి దగ్గర పరసువేది ఉంది అని ప్రతీతి. నేచురల్‌గా ఆయన చాలా భద్రంగా దాన్ని ఇనప్పెట్టెలో పెట్టాడు. కాని గురువుకదా, వాళ్ళు అంతా పిచ్చి పనులు చేస్తారు. దాన్ని ఇనప్పెట్టెలో పెట్టి ఆ ఇనప్పెట్టెని బయటపెట్టాడు. పరసువేది ఉన్న ఇనప్పెట్టెని లోపల ఎక్కడో పెట్టుకోవాలికదా! బయట పెట్టాడు.

గురువుగారి దగ్గర పరసువేది ఉంది అని చూట్టానికి అందరూ వచ్చారు. ఇంజనీర్లు, డాక్టర్లు, అందరూ వచ్చారు. గురువు

గార్ని అడిగారు, "మీ ఇనప్పెట్టెలో పరసువేది ఉందిటకదా, నేను చూస్తాను!"

"చూడండి" అన్నాడు. ఓ నాలుగు అడుగులు వాళ్ళు వేయగానే, "మీకు అర్హత లేదు, వెళ్ళిపోండి!" అనేవాడు.

గురువుని ఏం అంటాం! ఇందాక పాటలు పాడేంకదా, ముక్కోపి, ముక్కంటి, తిక్కశంకరయ్య వాడ్ని అడిగేది ఏంటన్నాం. అలాగే ఇంక గురువుని ఏం జేస్తాం?

ఓ చిన్న కుర్రాడు, పదేళ్ళవాడు వచ్చి "గురువుగారు మీ దగ్గర ఏదో పరసువేది ఉందిట, చూస్తాను" అన్నాడు.

"అక్కడేవుంది బాబూ, చూడు!" అన్నాడు.

"అబద్ధం చెప్తున్నారు గురువుగారు!" అన్నాడు.

ఇంక ఆ చుట్టుప్రక్కల ఉన్న వాళ్ళం దరికీ ఎంత కోపాలొచ్చేస్తాయో! "గురువుగార్ని ఇదడగొచ్చు, ఇదడక్కూడదు!"

నన్ను ఏం అడగాలో వాళ్ళకి నాకంటే ఎక్కువ తెలుసు, అసలు సర్వజ్ఞులు వాళ్ళు కదా, అనవసరంగా నేనింత గందరగోళంలో ఉన్నానే అని నేను చాలా కన్‌ఫ్యూజ్ అయి పోతాను. సరే అలాంటి రకరకాల గందర గోళాలు ఉన్నాయి, వాటిని ప్రక్కన పడేద్దాం.

సరే, ఇంక ప్రక్కవాళ్ళందరికీ కోపం వచ్చేసింది. "లాగేయండి, విసిరేయండి, బయటకి తగలేయండి, పరసువేది ఉన్న అంత గొప్ప గురువుగార్ని ఇలా అంటాడా?"

గురువుగారు "ఆగండి, వాడు అసలు ఎందుకలా అన్నాడో అడగండి" అన్నాడు.

ఆ కుర్రాడ్ని పిలిచారు. "ఏం బాబూ, ఎందుకలా అంటున్నావ్?" అన్నాడు.

"పరసువేది అందులో ఉంటే, అది ఇనప్పెట్టెగా ఎందుకుంది?" అని అడిగాడు.

అసలా కామన్‌సెన్స్ ఎవడికీ లేదు. చాలా తెలివైనటువంటి మానవజాతి.

మిస్టర్ బ్రౌన్ ఒక అల్ట్రా మోడరన్ బెడ్‌రూమ్‌లో ఉన్నాడు. దొంగాడొచ్చాడు, మెల్లిగా కిటికీలోంచి దూకాడు. లోపలున్న వస్తువులన్నీ మూటకట్టి కట్టేశాడు. ఏ వెరీ కాస్ట్లీ బెడ్‌రూమ్. మిస్టర్ బ్రౌన్‌గారు అంతా కూడా చూస్తున్నారు. వాడు అవి మూట కట్టుకుని వెళ్ళిపోయాడు.

ఈ బ్రౌన్ దొరగారే తెలుగు నిఘం టువుని వ్రాశారేమో! ఎంచేతంటే, ఆ విరాగ స్థితి ఎంతలా ఉంది అంటే, వాడు చూస్తూనే ఉన్నాట్ట, ఏమీ మాట్లాడలేదు.

ఆ ఇంటర్వ్యూలో వాళ్ళని అడిగిన ప్రశ్న ఏమిటీ అంటే, "ఎందువల్ల ఆయన ఏమీ మాట్లాడలేదు?"

మీరు చెప్పండి ఆన్సర్ ఏమిటో?

ఒక ఆన్సర్, "హిందువు కనుక."

"ఆ ఇల్లు బ్రౌన్‌గారిది కాదు కనుక"

☺ తప్పు ఆన్సర్.

కానీ అదొక మానవీయ లక్షణం.

***అసలు ఆన్సర్ ఏమిటీ అంటే,***

వాడికి అయిదు నెలలే వయసు. ఇంటర్వ్యూలో ఒకసారి ఇది అడిగారు.

5 నెలల వాడు అంతా చూస్తూనే ఉంటాడు, అంతకంటే వాడు ఏం చేస్తాడు?

మన వయస్సులు కూడా అలాగే ఉంటాయి. ఎంచేతంటే, పరశువేది ఇన పెట్టెలో ఉందన్నా, ఈ కథ విన్నప్పుడు నాకు కూడా అనుమానం రాలేదు. మిగతావాళ్ళ సంగతి నాకు తెలీదు. మీలో ఎవరికైనా వచ్చిందేమో నాకు తెలీదు. రాదు, ఆ కుర్రవాడికి వచ్చింది.

"గురువుగారూ! పరసువేది అందులో లేదు, ఉంటే మరి ఇనప్పెట్టె బంగారం అయిపోవాలికదా!" అన్నాడు.

"నీకు హక్కుందయ్యా, వెళ్ళి చూడు, అందులోనే ఉంది" అన్నాడు.

ఉంది అందులోనే. ఎలావుందది? గుడ్డకట్టివుంది. అంటే ఏమిటి? ఇనుముకి పరసువేదికి లింక్ లేదు.

✳ మీ ఆలోచనలకి, మీ మంచి మంచి భావాలకి, మీ చేతలకి లింక్ లేదు. పరసువేది అంటే ఆ లింక్ అంతే.

మీరు చాలా గొప్పగా ఆలోచించ గలరు, అందులో డౌటేంవుంది?

✳ కాని మీ యొక్క ఆలోచనలు ఆచరణ లోకి వచ్చే సరికల్లా రంగు మారిపో తాయి. కచ్చితంగా రంగు మారిపో తాయి. పరశువేది అంటే అది.

అంటే పరశువేది అంటే ఇప్పుడు అర్థమైందా మీకు? కాంటాక్ట్ ఉండాలి.

***దేనికి కాంటాక్ట్ ఉండాలి?***

మీ యొక్క ఆలోచనలకి,
మీరు చేసేటటువంటి చేతలకి.

లింక్ ఉండదు, చూసుకోండి మీరు.

☝ ఈ లింక్ ఎవడి ఎవడికి ఉంటుందో, వాడి దగ్గర పరసువేది ఉన్నట్టే.

***లింక్ ఉండటం అంటే?***

✳ నువ్వు ఏ ఆదర్శాలు చాలా మంచివని నమ్ముతున్నావో, ఎలా జీవిస్తే బావుం టుంది అని అనుకుంటున్నావో,

-- నువ్వు అలా జీవించి చూపించు.

దీనికి మీకు ఏ గురువూ అక్కర్లేదు. అది చాలా చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

***ఇదంతా ఎందుకు అంటే,***

మనల్ని మనం అటువైపు ఇన్‌స్పైర్ చేసుకోవటానికి, తోసుకోవటానికే తప్ప ఎవ్వడూ ఇంకొకడి బదులు జీవించలేడు.

ఒక్కడు ఆ దారమ్మట జీవించినా, సంపూర్ణ సృష్టి ఎక్కడున్నా వాడు మాత్రం అమరుడు అయిపోతాడు.

ఓ సి.వి.వి., ఓ లాహిరీ మహాశయ, ఓ బ్లావెట్స్కీ, ఓ శిరిడీ సాయి, ఓ రామకృష్ణ పరమహంస, వాళ్ళు చెప్పినట్టే అందరూ జీవించలేదుగా!

వాళ్ళకి అర్థమయిన ఆ ఆదర్శాలకు అనుగుణ్యంగా వాళ్ళు ఆచరణ చేశారు.

**చేస్తే ఏమయ్యారు?**

అమరులైపోయి, ఈనాటికీ కూడా మీరు నిజంగా వాళ్ళు చెప్పినట్టు చేస్తాం అనే దమ్ము చూపిస్తే,

సశరీరంగా మీకు వాళ్ళు కనిపిస్తారు.

చూసిన వాళ్ళని నేను ఎరుగుదును. వీళ్ళందరూ మీకు కనిపిస్తారు.

"మరి నాకు కనిపిస్తే బావుండ్నే!"

కనిపిస్తే బావుండ్నే అనేవాళ్ళకి కనిపించరు.

✳ మన మనసులు వాళ్ళకి మనకంటే చాలా బాగా తెలుసు.

ఇదీ మనసులో గుర్తుంచుకోండి. ఏం చెప్పానో, ఈ పాయింట్స్ నెమరేసుకోండి.

✧ మీ పరిస్థితులకి మీరే బాధ్యులు.

-- బయటి పరిస్థితులు ఎలా ఉన్నా దానికి మీరే కారణము.

✧ దాన్ని మార్చుకోవాలి అంటే, మీ ఆలోచనా విధానం మారాలి.

✧ ఆ ఆలోచనా విధానం మారటానికి కావలసిన మూడు సూత్రాలు,

-- నేను అమరుడ్ని,

-- నేను నడిచేటటువంటి లాస్, ఆచరణ సంహిత, వేదాలు.

-- నా గమ్యం ఏమిటి? శాంతి.

ఇవి మనస్సులో పెట్టుకున్న తరవాత, ఈ దారమ్మట వెళ్ళటానికి కావలసిన స్టెప్స్ రామాయణంలో బాగా దొరుకుతాయి. ఈ నవరాత్రిళ్ళలో దాన్ని కూడా చదువుకుందాం.

కాని మీకు హోమ్ వర్క్ ఏమిటంటే, ఆ బుక్, సంస్కృతీ పురుషుడు, మొదటి చాప్టర్ ఇందాక చూశారు కదా, 'సంస్కృతీ మూర్తి - పరమ పూజ్యగురుదేవులు'

మీరు అది చదివి నేను అడిగిన ప్రశ్నలకి జవాబు చెప్పాలి. బిట్ క్వశ్చన్స్ ఇస్తానో, లేకపోతే నారాయణరావుగారితో చెప్పి టెస్ట్ వ్రాయిస్తానో, ఏం చేస్తానో చూద్దాం.

స్వస్తి.



## డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | అకల్ట్ అనాటమీ, వాస్తు, అస్ట్రాలజీ, హోమియోపతి | 40.00 |
| 2. | రహస్య జ్యోతిర్విద్య | 40.00 |
| 3. | భూమిపై సశరీరంగా ఉన్న కల్కి అవతారం | 40.00 |
| 4. | సూర్యకిరణ విజ్ఞానము | 60.00 |
| 5. | నవయుగాన్ని నిర్మించే సావిత్రి సాధన | 85.00 |
| 6. | మాస్టర్ ఆర్.కె. లెటర్స్ | 160.00 |
| 7. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 180.00 |
| 8. | సావిత్రీ ఉపన్యాసాలు | 240.00 |
| 9. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు | 400.00 |
| 10. | ప్రాక్టికల్ థియాసఫీ | 30.00 |
| 11. | భగవద్గీత ఉపన్యాసాలు - 5 భాగాలు | 725.00 |
| 12. | ఆణిముత్యాలు - 1 (పై 5 భాగాల ముఖ్యాంశాలు) | 150.00 |
| 13. | ధ్యానానికి మొదటి మెట్లు - యమ, నియమాలు | 20.00 |
| 14. | శ్వాస ధ్యానము | 20.00 |
| 15. | వేదమయ జీవనం | 50.00 |
| 16. | భారతీయ జీవితవిధానం | 30.00 |
| 17. | ఆహారాన్ని అమృతంగా మార్చండి | 20.00 |
| 18. | ఈనాటి బానిస చదువులకి ప్రత్యామ్నాయం | 18.00 |
| 19. | ఋషుల వారసత్వాన్ని పొందండి | 24.00 |
| 20. | 2011 లోగా జరుగనున్న మూడు విప్లవాలు | 24.00 |
| 21. | చేతనత్వ విజ్ఞానపు సంకేతాలు - ఆయుధాలు | 20.00 |
| 22. | భారతీయ సంస్కృతి అందించే మూడు వరాలు | 15.00 |
| 23. | నిత్యజీవితంలో గాయత్రీ మంత్రము (గాయత్రీ స్మృతి) | 20.00 |
| 24. | స్వర్ణయుగము మాసపత్రిక సంవత్సర చందా | 240.00 |

(వి.పి.పి. ద్వారా రూ. 25.00 అదనం)

**ప్రతులకు :**

పి. సీతారాముడు, 7-7-45/5, నరసయ్య అగ్రహారం, భీమవరం - 534 203.

ఫోన్ నెం. : 08816 - 234615, 99853 33039